
కపాల దుర్గం
అడపా చిరంజీవి

# కపాల దుర్గం

(రివైజ్డ్ ఎడిషన్ - ఎక్కువ పేజీలతో)

## అడపా చిరంజీవి



శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,
హైద్రాబాద్-73.

# కపాల దుర్గం

రచన

**అడపా చిరంజీవి**

9989043117

రచయిత చిరునామా:

**అడపా చిరంజీవి**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

ప్రథమ ముద్రణ: 'చిన్నారిలోకం' మాసపత్రిక సీరియల్

ద్వితీయ ముద్రణ: జూలై, 2005

తృతీయ ముద్రణ: e-book (kinige.com) October, 2014

చతుర్థ ముద్రణ: ఆగష్టు, 2015

© సర్వహక్కులు రచయితవి

కవర్ డిజైన్: **యం. స్వామినాథ్**, 9246565264

బుక్ వర్క్: **ముమ్మడి హరి ప్రసాద్**

వెల: 80/-



**శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

# అడపా చిరంజీవి రచనలు

1. గాలిబంగ్లా
   (జ్యోతిచిత్ర వారపత్రిక సినిమా నవలల పోటీలో ఉత్తమ ద్వితీయ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన రచన)
2. ట్రంప్ కార్డ్
3. మృత్యుసింహాసనం
   (ఆంధ్రభూమి వారపత్రిక నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన అడ్వెంచరస్ థ్రిల్లర్ నవల)
4. హవేలి
   (ప్రియదత్త వారపత్రిక సీరియల్)
5. మృతసంజీవిని
   (ఉదయం దినపత్రిక సీరియల్)
6. యమడేంజర్
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
7. ఆఖరి క్షణం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
8. మరణ ముహూర్తం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
9. ప్రేమపోరాటం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
10. నిశాచరుడు
11. రాబందుల రాజ్యం
12. సహస్రాక్షుడు

13. మరణ సరిహద్దు
14. ప్రేమే నేరమౌనా?
15. క్షణమొక యుగం
16. చీకటి కళ్లు
17. యమధర్మం
18. కింజోరి
19. యమపాశం
20. ది జంగిల్
21. ప్రవరాఖ్యుడు
22. మేరానామ్ జోకర్
    (హాస్యకథా మణిహారం)
23. వనరాణితో రేరాజు
    (శృంగార కథామంజరి)
24. ఈకథకు ముగింపు లేదు
    (కరుణ రస కథామాలిక)
25. దెయ్యాలతో దెబ్బలాట
    (భయానక రస కథాజగత్తు)
26. ప్రేమాలయం
27. కపాలదుర్గం
    (చిన్నారిలోకం మాసపత్రిక సీరియల్)
28. వజ్రాల దీవి
29. కోటలో పాగా
30. రవ్వల మేడ
31. మాట్లాడే కోతి - మాయా తివాసి

# కపాల దుర్గం

**కుం**తల నగరం నడిబొడ్డున యమకింకరుడిలా వున్న ఓ రాజభటుడు దండోరా వేస్తున్నాడు.

నగర ప్రజలంతా ఎక్కడిపనులు అక్కడ వదిలేసి ఆతృతగా అక్కడికి వచ్చేశారు.

కాలాశ్వం మీద నిలుచున్న మరో సైనికుడు రాజశాసనాన్ని బిగ్గరగా చదువుతున్నాడు.

“ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మన ప్రభువులైన ధర్మసేనులవారు తెలియజేయునది ఏమనగా – ‘మన రాజ్యంలో చాలా రోజులుగా యవ్వనంలో వున్న కన్యలు – రోజుకో కన్య చొప్పున ప్రతీ రాత్రి చిత్ర విచిత్రంగా అదృశ్యమవుతున్న సంగతి ప్రజలందరికీ తెలుసు. కానీ కన్యలు ఎందుకు అదృశ్యమవుతున్నారో, వాళ్ళని మాయం చేసే శక్తి ఏమిటో యింతవరకూ అంతుపట్టలేదు. కన్యకామణుల అదృశ్యానికి కారణమూ తెలియరాలేదు. కనుక ఈ రహస్యాన్ని శోధించి, కన్యకామణుల్ని క్షేమంగా తీసుకొచ్చిన ధీరునకు మన రాజావారు ధర్మసేన ప్రభువులు అర్ధరాజ్యం యివ్వటంతోపాటు తమ పుత్రికారత్నం యువరాణి కాంచనమాలను ఇచ్చి

వివాహం చేయ నిశ్చయించినారు. కావున కండబలం, గుండెధైర్యం వున్న ఆసక్తిగల యువకులు ముందుకు రావలసిందహో... హో... హో...'

రాజశాసనం వినేసరికి అక్కడున్న యువకులందరికీ అపూర్వ అందాలరాశి కాంచనమాల జ్ఞాపకం వచ్చింది. కన్యకామణుల్ని వెదికి తీసుకు వచ్చినట్టు, పూలమాల సత్కారాలతో రాజుగారు ఘనసన్మానం చేసినట్టు యువరాణి కాంచనమాలను పెళ్ళాడినట్టు ఊహల్లోకి వెళ్ళిపోయిన యువకులంతా ఒక అడుగు ముందుకు వేయబోయి అదిరిపడి ఆగిపోయారు.

కన్యల్ని వెదకటానికి అప్పటివరకు వెళ్ళిన అనేకమంది యువకుల జాడలేదు! వాళ్ళు ఏమైపోయారో ఎవరికీ తెలీదు!

ముందు అర్ధరాజ్యాన్ని మాత్రమే ప్రకటించిన ధర్మసేనుడు ప్రజాక్షేమం కోసం యువరాణిని కూడా బహుమతిగా ప్రకటించారు.

అర్ధరాజ్యం కోసం, యువరాణి అందంకోసం సాహసం చేసి అంతులేకుండా పోయేకంటే – బ్రతికుంటే బలుసాకు తిని బ్రతకవచ్చనే ఆలోచనతో హడలిపోతూ వెనక్కి పారిపోయారా యువకులు.

కన్యల్ని వెదకటానికి ముందుకొచ్చిన కొందరు సాహస యువకులు రాజకోట బయట వున్న గంటను మోగించారు.

వెంటనే అక్కడ ప్రత్యక్షమైన పదిమంది సైనికులు వాళ్ళని రాజకోటలోకి తీసుకువెళ్ళారు.

ఆ సమయంలో ధర్మసేనుడు సభా ప్రాంగణంలో సింహాసనం మీద ఆశీనుడై వున్నాడు. అయినప్పటికీ అదృశ్య కన్యల్ని రక్షించడం తమ ప్రథమ కర్తవ్యం కాబట్టి – అప్పుడు జరుగుతున్న సభా సమావేశాన్ని వాయిదా వేశారు.

సాహస యువకులు ధర్మసేనుడి ముందుకు వచ్చారు.

వాళ్ళందరినీ ఓసారి దీక్షగా పరికించి చూశాడు ధర్మసేనుడు.

"ప్రాణాలకి తెగించి మీరంతా స్థిర నిశ్చయంతోనే వచ్చారా?" ధర్మసేనుడి ప్రశ్నకి వాళ్ళు కంగారుగా తలలు వూపారు.

సరిగ్గా అదే సమయానికి ఆ సభలోకి ప్రవేశించాడో సాధువు. అతడికున్న బారెడుగెడ్డం ముగ్గుబుట్టలా వుంది.

"ప్రభూ... నేను హిమాలయ పర్వతాల నుంచి తపస్సు ముగించుకుని ఈ దినమే నగర ప్రవేశం చేశాను. రాజ్య విశేషములడగగా కన్యకామణుల అదృశ్య సంఘటనలను విన్నాను. నా చేతనైన సాయం చేయాలని వచ్చాను". సౌమ్యంగా చెప్పాడా సాధువు.

ధర్మసేనుడి మోహంలోకి కళ వచ్చింది "ధన్యులం స్వామీ... మీరు మాకు ఏ విధంగా సహాయపడగలరు?"

"అంజనం వేసి కన్యలు అదృశ్యమైన మార్గాన్ని చూపించగలను..."

"సంతోషం... ఈ వీరులకు అవశ్యం ఆ మార్గాన్ని చూపించండి..."

* * *

సాధువు పద్మాసనం వేసి కూర్చున్నాడు. అతడి ఎదురుగా ముగ్గువేసి వుంది. ముగ్గు చుట్టూ పూజా ద్రవ్యాలు, మధ్యలో హోమం.

మంత్రోచ్చారణ చేస్తూ అగ్నిలో పూజా ద్రవ్యాలు వేశాడు సాధువు. మంట భగ్గున పైకి లేచింది.

తలస్నానం చేసి వచ్చి ఎదురుగా కూర్చున్న ఓ వీరుడి అరచేతి మధ్యలో నల్లటి చూర్ణాన్ని చంద్రబింబంలా పూస్తూ మంత్రోచ్చారణ చేశాడు సాధువు.

మంట వెలుగులో ఆ వీరుడికి ముందుగా 'ఆంజనేయుడు' కనిపించాడు! ఆ విషయం గ్రహించిన సాధువు చిరునవ్వు నవ్వాడు. "అవును నాయనా... అంజనీపుత్రుడు ఆంజనేయుడు నీకు దారి చూపిస్తాడు. తర్వాత ఏం కనిపిస్తుందో చూసి చెప్పు..."

కొన్ని క్షణాలు దీక్షగా అరచేతిలోకి చూసి చెప్పాడా వీరుడు "దక్షిణ దిక్కు కనిపిస్తుంది... తర్వాత చెట్లు, పుట్టలు, అడవులు... కొన్ని యోజనాల దూరం దాటిపోయింది... మూడు పగళ్ళు, మూడు రాత్రులు... సప్త సముద్రాలు దాటిపోయాయి... సప్తసముద్రాల ఆవతల ఓ మర్రిచెట్టు... ఆ మర్రి చెట్టు కింద ఒక పెద్ద... ఒక పెద్ద..." అతడి మాటలు తడబడ్డాయి.

"సంశయిస్తావే! చెప్పు నాయనా! ఆ మర్రిచెట్టు కింద ఏముంది?"

ఆ వీరుడు భయంతో కళ్లు తేలేశాడు" బ్రహ్మరాక్షసి బాబోయ్..."

మిగిలిన వీరులు కూడా జడుసుకున్నారు. ఆ తర్వాత ఆ వీరుడికి మరింకేమీ కనిపించలేదు.

"క్షమించండి మహారాజా. వీరుడు భీరువు కావడంతో దృశ్యం అదృశ్యమైంది. వీరాంజనేయుడు వీరులకి మాత్రమే దృశ్యాన్ని వీక్షింపజేస్తాడు" సంజాయిషీగా చెప్పాడు సాధువు.

ఆ వీరులంతా వెనుకంజ వేసేసరికి ధర్మసేనుడు చింతాక్రాంతుడయ్యాడు.

ఈ తతంగమంతా గమనిస్తున్న ఓ ధీరయువకుడు ఒక్కదుటున ముందుకి వచ్చాడు. ఠీవిగా తలవంచి ధర్మసేనుడికి అభివాదం చేశాడు "మహారాజా.. మీరు అనుమతి యిస్తే – కన్యల్ని వెదికి క్షేమంగా నేను తీసుకొస్తాను"

"నీవెవరు నాయనా?"

"మీ సైన్యాధిపతి శూరసేనుడి కుమారుణ్ణి మహారాజా... నా పేరు అమరసింహుడు..."

పక్కనే వున్న సైన్యాధిపతిని చూశాడు ధర్మసేనుడు. నవ్వుతూ తలవూపాడు శూరసేనుడు.

ఎందుకో అతణ్ని చూసి ఈ కార్యం మీద అమరసింహుణ్ణి పంపించాలని ధర్మసేనుడికి అనిపించలేదు. "చిరంజీవి! నీ ధైర్యం ఎన్నతగిందే. కాని యిది

చాలా ప్రమాదకరమైన సాహసం. ముందు వెనుకలు ఆలోచించి నిర్ణయం తీసుకో..."

"క్షమించండి మహారాజా... నా నిశ్చయానికి తిరుగులేదు."

అమరసింహుడి పక్కనే వున్న మిత్రుడు చిత్రాంగుడు భయంతో నిలువెల్లా కంపించిపోయాడు.

"మిత్రమా... మర్రిచెట్టు, బ్రహ్మరాక్షసులతో నేను వేగలేను. భయంతో చస్తాను. అదీకాక మహారాజుగారు కూడా ఈ ప్రయాణం ప్రమాదమని చెబుతూనే వున్నారు కదా! ఇలాంటి సాహసాలు మనకి వద్దు..."

చిత్రాంగుడి వైపు అమరసింహుడు కోపంగా చూసేసరికి అతడు ఠక్కున నోరు మూసుకున్నాడు.

"కన్యల్ని రక్షించలేకపోతే, నీకు మేము విధించే శిక్ష ఏమిటో తెలుసా?" హెచ్చరికగా అడిగాడు ధర్మసేనుడు.

"తెలుసు మహారాజా... శిరచ్ఛేదనం..." ధీరోదాత్తంగా పలికాడు అమరసింహుడు.

'అమ్మబాబోయ్... శిరచ్ఛేదనమే...'' చిత్రాంగుడు భయంతో బిగుసుకుపోయాడు.

ఆ తర్వాత సాధువు అమరసింహుడి చేతిలో అంజనం వేశాడు.

ఆ మర్రిచెట్టు కింద బ్రహ్మరాక్షసి కనిపించింది. పరమభీకరంగా వున్న ఆ రాక్షసి ముళ్ళఖడ్గంతో మర్రిచెట్టుని కాపలా కాస్తోంది.

ఆ మర్రిచెట్టు తొర్రలో విశాలమైన మైదానం... అడవి.. అడవి మధ్యలో వుంది... ఎత్తయిన కపాల దుర్గం.

లక్షల కపాలాలతో నిర్మించబడిన ఆ కపాలదుర్గం ఆకాశాన్ని అంటినట్టు వింత కాంతితో ప్రకాశిస్తోంది. అంతటి పటిష్టమైన కోటని ఏ యితర

రాజ్యంలోను చూడకపోవడం వల్ల అమరసింహుడు చాలా సేపటి వరకు ఆశ్చర్యం నుంచి తేరుకోలేకపోయాడు.

అతడు ఎంతకీ మాట్లాడకపోయే సరికి సాధువు ప్రశ్నించాడు. "ఇంకేమి కనిపిస్తోంది నాయనా?"

కపాల దుర్గాన్ని ఆకస్మాత్తుగా నల్లటి మబ్బులు కమ్మేసరికి అమరసింహుడు తలవిదిలించాడు. "చీకటి తప్ప మరేమీ కనిపించడం లేదు స్వామీ..."

కొన్ని విగడియలు ఆలోచించి చెప్పాడు సాధువు. "మహారాజా... ఆంజనేయ శక్తిని అడ్డుకునే శక్తి ఏమిటనేది యిదమిత్థంగా తేల్చి చెప్పడం కష్టం. ఆ కపాలదుర్గం దగ్గర ఏదో మహాశక్తి వుందని మాత్రం అర్థమవుతోంది. కపాలదుర్గాన్ని ఆ శక్తి అష్టదిగ్బంధనం చేసిందని కూడా తెలుస్తోంది. చీకటి కనిపించటానికి కారణం అదే. ఆ శక్తి ఏమిటో తెలుసుకోవాలంటే – సాహస యాత్ర చేసి తీరవలసిందే!"

పద్మాసనంలోంచి దిగ్గున లేచాడు అమరసింహుడు. "మహారాజా... నన్ను ఆశీర్వదించండి"

మిత్రుడి వేగం చూసి చిత్రాంగుడు భయంతో బిగుసుకుపోయాడు.

ధర్మసేనుడు, సాధువు, మరికొందరు పెద్దలు అమరసింహుణ్ని ఆశీర్వదించారు.

ప్రయాణానికి సిద్ధమైన అమరసింహుడు తల్లి దీవెనల కోసం ఎదురుచూస్తున్నాడు.

చిత్రాంగుడు ఏడుపు ఒక్కటే తక్కువగా మూట, ముల్లె భుజానికి ఎత్తుకున్నాడు.

"నాయనా... నీ ప్రయాణం నాకేదో తెలియని భయాన్ని కలిగిస్తూన్నది."

అంది – అమరసింహుడి తల్లి దేవకీదేవి.

"నాకూ అలాగే వుంది పిన్నీ..." ఆమెకు వంతపాడాడు చిత్రాంగుడు.

"అదృశ్యమైన కన్యల్ని తీసుకురాలేకపోతే – రాజావారు మరణదండన శిక్ష విధిస్తారని విన్నాను..."

"కన్యల్ని వెదకడానికి వెళ్ళిన వాళ్ళు యింతవరకు వెనక్కి తిరిగిరాలేదు మొర్రో అంటుంటే – నువ్వింకా మరణ దండన అంటావేంటి పిన్నీ" భయంగా చెప్పాడు చిత్రాంగుడు.

"చిత్రాంగా... నీకీ ప్రయాణం యిష్టం లేనిచో ఆగిపోవచ్చు. నాకేమీ అభ్యంతరం లేదు."

"క్షమించు మిత్రమా... వీరుణ్ని కావాలనేదే నా ధ్యేయం. భయం కొద్దీ అన్నానుగానీ నీదారే నాదారి!" ధైర్యం నటిస్తూ అన్నాడు చిత్రాంగుడు.

"చిన్నతనం నుంచి నాకు వీరత్వాన్ని నూరిపోసిన నీవంటి వీరవనిత అలా మాట్లాడవలదమ్మా..." తల్లితో సౌమ్యంగా చెప్పాడు అతడు.

అప్పుడే అక్కడికొచ్చిన శూరసేనుడు అన్నాడు "దేవకీ... మన చిరంజీవులను నిర్భయంగా ఆశీర్వదించి పంపించు".

అమరసింహుడికి, చిత్రాంగుడికి హారతి యిచ్చి, వీరతిలకం దిద్ది దీవించింది. "విజయులై క్షేమంగా తిరిగిరండి..."

అమరసింహుడి శ్వేతాశ్వం, చిత్రాంగుడి కాలాశ్వం దక్షిణదిక్కుకేసి ఆగమేఘాలమీద పరుగులు తీస్తున్నాయి. చెట్లు, పుట్టలు, కొండలు, గుట్టలు దాటిపోతున్నాయి. ఆ మేలుజాతి గుర్రాలు అలుపు అనేదిలేకుండా దౌడు తీస్తున్నాయి.

ఆకలి దప్పులు మరచి ప్రయాణించిన ఆ మిత్రులు సాయంకాల సమయానికి ఓ అడవి ప్రాంతాన్ని సమీపించారు.

కళ్లాలు బిగించి గుర్రాల్ని నిలిపారు.

కడుపులో ఎలుకలు పరిగెడుతుండే సరికి గాబరాగా అన్నాడు చిత్రాంగుడు. "మిత్రమా... సమీపాన ఒక పూటకూళ్ల ఇల్లయినను, పేదరాసి పెద్దమ్మ అయినను కానరాదేమి?"

"పూటకూళ్ల యిల్లు కపించటానికి యిది నగరం కాదు, అడవి..." అన్నాడు అమరసింహుడు.

"ఓరి నాయనో... ఇప్పుడు నా ఆకలి మాటేమిటి?"

"ఏముంది... పళ్ళు, ఫలాలు తినాల్సింది..." అంటూ ఓ చెట్టు ఎక్కాడు అమరసింహుడు.

చుట్టూ చెట్లు. ఎటుచూసినా అల్లిబిల్లిగా అల్లుకున్న మొక్కలు, పొదలు దర్శనమిస్తున్నాయి.

ఆ చెట్ల మధ్య వున్న చిన్న నీటి కొలనులోకి దిగి గుర్రాలు ఒగురుస్తూ నీళ్ళు తాగుతున్నాయి.

ఆ చెట్టు నున్న ఫలాలు కోసి కిందికి దిగాడు అమరసింహుడు. అవి ఎర్రగా, గుండ్రంగా వున్నాయి.

"కొంపతీసి ఈ ఫలాలు తింటే కోతులుగానో, కోళ్ళుగానో మారిపోం కదా?"

అమరసింహుడు పకపకా నవ్వాడు. అతడి భుజం తట్టి, ముందుగా ఓ ఫలాన్ని తను తిన్నాడు. "చాలా రుచిగా వుంది మిత్రమా!" అని అతడు చెప్పగానే ధైర్యం చేసి తనూ తిన్నాడు.

"అవును సుమా! అద్భుతమైన రుచి..." అంటూ అరడజను ఫలాలు తినేశాడు చిత్రాంగుడు. "ఈ వింత ఫలాల పేరేమిటి చెప్మా..."

"రాకాసి ఫలాలు..."

"బాబోయ్..."

అమరసింహుడు నవ్వాడు. "కాదులే... వేళాకోళం!"

"నీకెప్పుడూ పరాచకాలే... గుండె బేజారెత్తిపోయింది".

"సరే, పద. ఆ చెట్టు మీద పడుకుందాం".

"మిత్రమా! చూస్తుంటే యిది దండకారణ్యంలా వుంది".

"అవును..."

ఆందోళనగా అన్నాడు చిత్రాంగుడు. "దండకారణ్యంలో బ్రహ్మరాక్షసులు వుంటారని విన్నాను"

"నేను నీ వెంట వుండగా నీకేం భయం లేదు". ధైర్యం చెప్పాడు.

ఇద్దరూ ఓ చెట్టు ఎక్కి విశాలమైన ఓ కొమ్మ మీద మేనువాల్చారు.

కనుచీకట్లు ముసురుకున్నాయి...

అదే గడియలో ఓ నక్క కుర్రోమంటూ అరిచింది.

తృళ్లిపడి లేచి, అమరసింహుడికి దగ్గరగా జరిగి పడుకున్నాడు చిత్రాంగుడు.

దండకారణ్యాన్ని చీకట్లు అలుముకున్నాయి.

నెలపొడుపు కావడం వల్ల కొద్ది వెన్నెల చెట్ల సందుల్లోంచి పడుతోంది.

క్రూర జంతువుల గర్జనలు ఉండి ఉండి భీకరంగా వినిపిస్తున్నాయి.

చెట్టు కొమ్మమీద అమరసింహుడు, చిత్రాంగుడు గాఢ నిద్రాపరవశులై వున్నారు.

అదే గడియలో భీకరంగా వున్న ఓ అరడజను భూతాలు ఆ కొమ్మమీద అకస్మాత్తుగా ప్రత్యక్షమయ్యాయి!

కోరపళ్ళతో భీకరంగా వున్న ఆ భూతాలు చిత్రాంగుణ్ణి సమీపించి సైగలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kapala+Durgam+Revised+Edition**

* * *